జిల్లాలో పకడ్బందీగా రీసర్వే

- తప్పులు లేని భూ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు
- అర్హత కలిగిన వారికి పింఛన్లు తొలగించం
- పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

జిల్లాలో డా॥వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద పకడ్బందీగా రీసర్వే చేపడుతున్నామని కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాడు పుట్టపర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద జిల్లాకు 3,486 భూహక్కు పత్రాలు ప్రింట్ చేసి పంపామన్నారు. ఇందులో 79 తప్ప మిగతా వాటిలో రకరకాల తప్పులు దొర్లాయన్నారు. తప్పులుదొర్లిన వాటిని సరి చేసేలా మళ్లీ వెనక్కు పంపామన్నారు. పూర్తి స్థాయిలో వచ్చిన భూ హక్కు పత్రాలను సంక్రాంతి లోపు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 461 గ్రామాలకు గాను 333 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేశామన్నారు. డ్రోన్ సర్వే పూర్తి అయిన తర్వాత సర్వే ఆఫ్ ఇండియా నుంచి ప్రింట్ అయి వచ్చిన ఒఆర్ఎస్ ఇమేజెస్ 57 మాత్రమే అయ్యాయని, 26 గ్రామాల్లో తుది ఆర్ఒఆర్ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు. దీనిపై ఎవరికి అభ్యంతరాలున్నా ఫామ్-8 ద్వారా ఫిర్యాదు చేయొచ్చన్నారు. రీ సర్వే విషయంలో ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. అవినీతి, తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వే చేపడతామని చెప్పారు.

7,422 మంది లబ్ధిదారులకు రూ.11.84 కోట్ల పంపిణీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన నవరత్నాలు - లబ్ధిదారులకు ద్వైవార్షిక నగదు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి గతంలో వివిధ కారణాలతో లబ్ధి పొందని వారిని గుర్తించి ఈ సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో అర్హులైన 7,422 మంది లబ్ధిదారులకు రూ.11.84 కోట్ల పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

అర్హుల పింఛన్లు తొలగించం

జిల్లా వ్యాప్తంగా పింఛన్లపై సర్వే కొనసాగుతోందని, ఇందులో అర్హుల పింఛన్లు ఎవరివీ తొలగించమని దీనిపై లబ్ధిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి జిల్లా వ్యాప్తంగా 8,660 మందికి నోటీసులు ఇచ్చామన్నారు. నోటీసులు ఇచ్చిన వారందరి పింఛన్లు తొలగిస్తామని భావించాల్సిన అవసరం లేదన్నారు. అధికారుల పూర్తి స్థాయి విచారణ అనంతరం మాత్రమే అనర్హుల పింఛన్లు తొలగిస్తామని చెప్పారు.

మొక్క మాత్రమే చాలు...

జనవరి ఒకటో తేదీన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చేవారు ఒక మొక్క, గులాబీ పువ్వు మాత్రమే ఇస్తే చాలని కలెక్టర్ బసంత్‌కుమార్ సూచించారు. తాను, జాయింట్ కలెక్టర్, తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనవరి 1వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు అందుబాటులో ఉంటామని చెప్పారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, ఇతరులు బొకేలు, స్వీట్ బాక్స్ లు, కేకులు తీసుకురాకూడదన్నారు. వాటి స్థానంలో ఒక గులాబీ పువ్వు, ఉపయోగపడేందుకు వీలున్న మొక్క ఇస్తే చాలన్నారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొదలుకాని నేపథ్యంలో బ్లడ్ బ్యాంక్, జన ఔషధీ మెడికల్ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా విరాళాలు అందించాలన్నారు.

మార్కెట్ ఛైర్మన్‌గిరి ఎవరిదో..!

- ఆశావాహుల ప్రయత్నాలు
- బిసి మహిళలకు పెద్ద పీఠ వేసిన ప్రభుత్వం
- మార్కెట్ ఏర్పాటు నుంచి ఎస్సీలకు దక్కని చోటు

ప్రజాశక్తి-హిందూపురం

పుట్టపర్తి జిల్లాలోనే హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డు పెద్దది. దీని పాలక వర్గం గడువు ముగిసి ఆరు నెలలు పూర్తి అయినా, ఇంత వరకు పాలకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. గతేడాది ఛైర్మన్ పదవి ఓసీ పురుషులకు కేటాయించడంతో పోటాపోటీగా ముందుకు వచ్చారు. ఈ ఏడాది బిసి మహిళాకు రిజర్వు చేయడంతో ఎవరూ ముందుకు రావాడం లేదు. జనవరి నుంచి హిందూపురం మార్కెట్‌యార్డులో చింతపండు వ్యాపారాలు ప్రారంభం అవుతాయి. ఇక్కడ నుంచి చింత పండు దేశా విదేశాలకు ఎగుమతి అవుతుంది. ఇంత పెద్ద ఎత్తున వ్యాపారాలు జరిగే మార్కెట్‌కు వెంటనే కమిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని రైతులు చెబుతున్నారు. పుట్టపర్తి జిల్లాకు సంబంధించి హిందూపురం-బిసి మహిళా, పెనుకొండ-బిసి జనరల్, గోరంట్ల-ఓసీ, ధర్మవరం ఎస్సీలకు కేటాయించారు. ఈ కమిటీలకు గడువు మగిసి ఆరు నెలలు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు పాలక వర్గాన్ని నియమించలేదు. తనకల్లు, మడకశిర, కదిరి కమిటీలను ఏర్పాటు చేశారు.

పురంలో కనిపించని వేడి...

రాష్ట్రంలోనే హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి నుంచి చింతపండు దేశ విదేశాలకు ఎగుమతి అవుతుంది. అనంతపురం మార్కెట్ తరువాత అతి పెద్ద మార్కెట్ హిందూపురందే. గతంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గిరి కోసం ఆశావహులు విశ్వ ప్రయత్నాలు చేసే వారు. అయితే హిందూపురం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ గిరి బీసీ మహిళాకు రిజర్వేషన్ రావాడంతో ఆ వేడి కనిపించడం లేదు.

ఎస్సీలకు దక్కని చోటు

హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డు 1970వ సంవత్సరంలో ప్రారంభం అయ్యింది. అప్పటి నుంచి ఎస్సీ సామాజిక వర్గానికి ఒక్క సారి కూడా అవకాశం దక్క లేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అన్ని సామాజిక వర్గాల వారికి ఛైర్మన్ పదవిని కేటాయించారు. ఇందులో ఎక్కువ సార్లు రెడ్డి సామాజిక వర్గానికే కేటాయించారు. ఒక్క సారి ముస్లిం మైనార్టీ వర్గానికి కేటాయించారు. ఈ సారి మార్కెట్ ఛైర్మన్ పదవి ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించాలని ఆ సామాజిక వర్గం వారు కోరుతున్నారు.

కమిటీ ఇలా ...

కమిటీకి గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఉంటారు. కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తో పాటు 13 మంది సభ్యులు ఉంటారు. ముగ్గురు ట్రేడర్స్ ఎక్స్ అఫిషియో సభ్యులు ఉంటారు. మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ, హార్టికల్చర్ ఏడీలు, మున్సిపల్ కమిషనర్, మండలానికి సంబంధించి ఓ సహకార సంఘం అధ్యక్షులతో మొత్తం 20 మంది ఉంటారు. మార్కెట్ కమిటీ సభ్యులు కాలపరిమితి ఏడాది మాత్రమే ఉంటుంది. ఆపై రోటేషన్ ప్రాతిపదికన ఈ ప్రక్రియ కొనసాగనుంది.

ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ బసంత్‌కుమార్

అర్జీలకు త్వరితగతిన పరిష్కారం

కలెక్టర్ బసంత్ కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

స్పందన అర్జీలకు సంబంధించి అర్జీదారులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎనుములపల్లి క్రాస్ సమీపంలో ఉన్న ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయిలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, డిఆర్ఒ కొండయ్య, పుట్టపర్తి ఆర్డీవో భాగ్యరేఖతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో 134 వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పందన తహశీల్దార్ గోపాలకష్ణ, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, సిపిఒ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి ఆరుగురు బహిష్కరణ

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

బుక్కపట్నం మండలానికి చెందిన పేదరాసు సుబ్రహ్మణ్యం తో పాటు మరో ఐదుగురిని పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం టిడిపి స్థానిక కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లతో మాజీ మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ పల్లె రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. బుక్కపట్నం మండలం రాసింపల్లి సమీపంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్ పై పేదరాసు వరదప్ప, లక్ష్మీనారాయణ, రాజు, చెన్నప్ప అను వ్యక్తులు ఆదివారం దాడి చేయడాన్ని నియోజకవర్గ కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. సామాజిక మధ్యమాలలో పేదరాసుపై వ్యాఖ్యలు చేసినందుకు ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఉంటూ పార్టీ నాయకుల పైనే భౌతిక దాడులకు దిగడం సరైనది కాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే అధిష్టానం దృష్టికి తేవాలన్నారు. ఇలా చేయడం పద్ధతి కాదన్నారు. నియోజకవర్గ కమిటీ వారిపై బహిష్కరణకు తీర్మానం చేసిందని ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం బాధితులు రమేష్ తో పాటు నాయకులు ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కన్వీనర్లు, జిల్లా పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న 'పల్లె', టిడిపి నాయకులు

ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం

కదిరి టౌన్ : ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కదిరి రూరల్ మండలం, కుమ్మరవాండ్లపల్లి-2 గ్రామ సచివాలయం పరిధిలోని సున్నపుగుట్ట తండా, సిపిఐ కాలనీల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ప్రజాసంక్షేమ పథకాల అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్, నాయకులు సాదిక్, ఎస్ఎండి ఇస్మాయిల్, వైస్ ఎంపీపీలు ఆనంద నాయక్, ఆదినారాయణ, జిల్లా అగ్రి బోర్డు మెంబర్ సుధీర్ రెడ్డి, సర్పంచి మణికంఠ నాయక్, ఎంపీటీసీలతో పాటు నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రొద్దం : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ అన్నారు. మండలంలోని పి.కొత్తపల్లి, రొప్పాల, పెద్ద మంతూరు గ్రామాల్లో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పెద్దమంతురు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తిమ్మయ్య, ఎంపీపీ,చంద్రశేఖర్, జెడ్పీటీసీ పద్మ అక్కులప్ప, స్థానిక సర్పంచితో పాటు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

చేనేతల కోసం పోరాడుదాం

ధర్మవరం టౌన్ : చేనేతలకు అన్ని రంగాల్లో సమన్యాయం కోసం పోరాడాల్సిన అవసరం ఉంతైన ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ధర్మవరంలో ఏపీచేనేత ఉద్యోగుల రాష్ట్ర కన్వీనర్ దీవిప్రకాశ్ అధ్యక్షతన చేనేతల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ చేనేత ఉద్యోగుల రాష్ట్రఆధ్యక్షులు కెవివిశేషయ్య, ప్రధానకార్యదర్శి చింతనాగరాజు, జయ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకప్పుడు జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన చేనేత పరిశ్రమ నేడు దుర్భరపరిస్థితులలోకి చేరిందన్నారు. చేనేతకు పూర్వవైభవం రావాలంటే అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఇటీవల కేతిరెడ్డికాలనీలో అప్పుల బాధతో ఆత్మహత్యచేసుకున్న చేనేత కార్మికుడు కాలూరుకృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు ఈసందర్భంగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కవి జగన్, ప్రసాద్, ఒంగోలు వెంకటేశ్వర్లు, నెల్లూరు చంద్రశేఖర్‌తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన 250 మంది చేనేతలు పాల్గొన్నారు.

చేనేత ఉద్యోగులు, వృత్తినిపుణులు, విద్యావంతుల అభివాదం

తీర్మానాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాం...

పెనుకొండ : టీడీపీ ఈడిగ సాధికార జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చెప్పిన పలువురి నేతల అభిప్రాయాలను, తీర్మానాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని ఈడిగ సాధికార రాష్ట్ర అబ్జర్వర్ తాతా జయప్రకాష్ నారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని బ్రాందీ షాపులను ఈడీగ గౌడ కులస్తులకు 30 శాతం ఇవ్వాలని సమావేశంలో తీర్మానించామన్నారు. దీంతో పాటు సమావేశంలో చేసిన తీర్మాణాలను, నాయకుల అభిప్రాయాలను పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ,రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిన్నప్పయ్య, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, నాయకులు జగలేటి శ్రీనివాసులు గౌడ్, జగలేటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

పేదల కడుపు కొట్టొద్దు : టిడిపి

ప్రజాశక్తి-హిందూపురం

నిబంధనల పేరుతో పింఛన్లను తొలగించి పేదల కడుపు కొట్టొదని టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ ముందు ధర్నా నిర్వహించి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ సుధాకర్‌కు సమర్పించారు. అదే విధంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి, డిటికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంజినప్ప, రామాంజినమమ్మ, నవీన్, నెట్టప్ప, శ్రీనివాసరెడ్డి, మురళి, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్‌కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ శ్యామ్ కిరణ్, బీఎస్పీ శ్రీరాములు, గ్రేటర్ రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ శ్రీనివాసులు, ఎంఎస్ఎఫ్ రవి, ఎంఐఎం మున్నా, యువజన నాయకుడు మధు, టిడిపి రజాక్, కెవిపిఎస్ రమణ, న్యాయవాది ఉల్కప్ప, అన్ని పార్టీల కార్యకర్తలు హరి, కలీం, గంగప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి రొద్దం

మండలంలోని కోగిర , కంబాలపల్లి , శాపురం గ్రామాలకు చెందిన భూమిలేని నిరుపేదలు సాగు చేసుకుంటున్న భూములకు అసైన్మెంట్ చేయాలని సాగుదారులతో కలిసి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ 12 సంవత్సరాల నుండి భూమిలేని దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సాగులో ఉన్న వారందరికీ అర్హులుగా గుర్తించి అసైన్మెంట్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం చేయకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాగుదారులు భీమకరాజ్, నారాయణ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న మహిళారైతులు

యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు కబ్జా

కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి కదిరి టౌన్



స్థానిక ప్రజాప్రతినిధి అండదండలతో పలువురు వైసిపి నాయకులు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు ఏసిన విలేకరుల సమావేశంలో కందికుంట మాట్లాడారు. కదిరి పట్టణం సైదాపురం గ్రామపొలం సర్వేనెంబర్ 206లోని ప్రభుత్వ భూమినిఅధికార పార్టీకి చెందిన కుర్లి శివారెడ్డి ఆక్రమించారని ఆరోపించారు. ఓ వ్యక్తి మున్సిపాలిటీ అనుమతి లేకుండా అక్రమంగా శాశ్వత నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుంచి కాపాడుతానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ఇప్పుడు 206 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో వారి పార్టీకి చెందిన వ్యక్తులే కబ్జా చేస్తుంటే ఎందుకు కాపాడలేకపోతున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి అప్పుజెప్పాలని డిమాండ్ చేశారు.

విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

సమరభేరి యాత్రను జయప్రదం చేయండి

హిందూపురం : జనవరి 1నుంచి 4వరకు భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 28న హిందూపురం నుంచి భీమవరం వరకు నిర్వహించే సమరభేరి యాత్రను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప కోరారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఐటియు అనుబంధంగా ఉన్న అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు సమరభేరి యాత్రలో పాల్గొనిజయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు జగదీష్, పట్టణ ఉపాధ్యక్షులు అత్తర్ బాబా, పట్టణ కమిటీ సభ్యులు చంద్ర, జయప్ప, సద్గురు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

ఓబుల దేవర చెరువు : మండల పరిధిలోని దాదిరెడ్డిపల్లిలోని శ్రీ అక్కదేవతల ఆలయ అభివృద్ధికి బండ్లపల్లి గ్రామానికి చెందిన నాగప్ప, ఉత్తమ్మ దంపతులు విరాళం అందజేశారు. ఈ మేరకు వారు సోమవారం తమ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పదివేల రూపాయలు నగదును పూజారి వెంకటేష్‌కి అందించారు.

అనాథ విద్యార్థులకు అండగా ఉంటాం

బత్తలపల్లి : అనాధ విద్యార్థులను తమ ట్రస్టు అన్ని విధాలుగా ఆదుకుంటుందని హజరత్ ఇమామ్ ఏ ఖాసీం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ ఇస్మాయిల్, చైర్మన్ మక్లుమ్ ఖాసీం తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం అనంతపురం జిల్లా క్రిసెంట్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్టుకు చెందిన అనాధ విద్యార్థులకు 200కిలోల బియ్యం, 150 నోటుబుక్కులు, పెన్సిల్లు, పెన్నులు, ఇతర వంటసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బాబావలి, ట్రైలర్ ఖాజా హుస్సేన్, అహ్మద్, బాబాఫక్రుద్దీన్, షేక్షావలి, గుండు సాబ్, రామాంజి, మాతంగి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

టెండర్ రద్దు చేయాలని వినతి

పెనుకొండ : దర్గాకు సంబంధించిన భూములలో నగర పంచాయతీ అధికారులు ఇచ్చిన టెండర్ ను రద్దు చేయాలని ముస్లిం సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింసంఘాల నాయకులు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబయ్య స్వామి దర్గా భూములలో నగర పంచాయతీ వారు నిబంధనలకు విరుద్ధంగా సర్వే నంబరు, విస్తీర్ణం కనబరచకుండా టెండర్ – బహిరంగ వేలం ప్రకటన వేశారని విమర్శించారు. టెండర్ ను రద్దుపరిచి పాత పద్ధతిలో కొనసాగించాలని లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ముస్లిములు

గ్రామకంఠం భూమిని కాపాడండి

ఓబుల దేవర చెరువు : మండలంలోని సున్నంపల్లి పంచాయతీలోని గ్రామ కంఠం భూమి కబ్జా గురైందని దీనిని కాపాడాలని ఆర్‌సిపి నాయకులు కోరారు. ఈ మేరకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ శ్రీధర్‌కు సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది రూపాయలు విలువ చేసే గ్రామకంఠం భూమిని కొందరు భూస్వాములు కబ్జా చేసి విక్రయానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు కానీ ప్రభుత్వ కార్యాలయాలకు గాని ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు శివమ్మ, రామచంద్ర, ఈశ్వరయ్య, జనార్ధన్, వెంకటరమణ, గౌస్‌పీర్, రమణమ్మ, అలివేలమ్మ, సుశీల, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో ఆధార్ నమోదు కేంద్రం

ప్రజాశక్తి బత్తలపల్లి

మండలంలో మూడ విడత కింద రెండు రోజుల పాటు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సాయిమనోహర్ తెలిపారు. 2010 నుండి 2016 వరకు ఆధార్కార్డు చేయించుకున్న వారు వారి ఆధార్‌ను అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

గాండ్లపెంట : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ కృష్ణానాయక్, హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పామిడి ముంతాజ్‌వలి, చిన్నప్పయ్య, జయరాములు, ఎంపీపీ జగన్మోహన్, వైసీపీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో పాటు నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కొత్తచెరువు : ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వెంకటరమణ నాయక్, వైసీపీ మండల కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, హెచ్‌ఎం చెన్నకృష్ణారెడ్డి నాయకులు రెడ్డప్పరెడ్డి, వాల్మీకి శంకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువుల పట్ల శ్రద్ధ చూపుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, సర్పంచి నాగలక్ష్మి రాజు, జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ గోపాల్ నాయక్, తహశీల్దార్ నటరాజ్, ఇఒఆర్‌డి ఇందిరాబాల, అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి, కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు నూర్జహాన్, నాగ పద్మజ, విద్యా కమిటీ చైర్మన్ ఆదినారాయణ, కేశప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండలంలోని అప్రాచెరువు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను సోమవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం వెంకటరాముడు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సర్పంచి శారదమ్మ, ఎంపీటీసీ త్రివేణి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నాగరాజు, ఎంఇఒ చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లిలో విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న నాయకులు

నోటీసులిచ్చారు..చేతులు దులుపుకున్నారు...

పశుసంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణంలో నిర్వహిస్తున్న పూల వ్యాపారాలు

నోటీసు అందజేస్తున్న అధికారి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో రూ.23కోట్లు వెచ్చించి నిర్మించిన మున్సిపల్ వాణిజ్య భవనం నిరుపయోగంగామారింది. వాణిజ్య భవనాన్ని ప్రారంభించి నాలుగు నెలలు కావాస్తున్న ఇప్పటి వరకు అక్కడ పూర్తి స్థాయిలో వ్యాపారాలు జరగడం లేదు. ఉన్నపళంగా మార్కెట్‌ను తొలగించే సమయంలో పూల వ్యాపారస్తులకు పశువర్ధక శాఖకు చెందిన డిప్యూటి డైరెక్టర్ కార్యాలయ ఆవరణంలో స్థలాన్ని కేటాయించారు. పూల వ్యాపారులకు నూతన మార్కెట్‌లో ప్రత్యేక గదులను కేటాయించి దీనికి సంబందించి వేలం పాటలను నిర్వహించారు. అయితే పూల వ్యాపారులు అక్కడికి వెళితే అద్దెలు చెల్లించాల్సి వస్తోందని....స్థానిక పశువర్ధక శాఖ కార్యాలయంలోనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వెంటనే ఖాళీ చేయించాలని పశువర్ధక శాఖ అధికారులను మున్సిపల్ అధికారులు పలు మార్లు కోరినప్పటికి వారు స్పందించలేదు. ఈనేపథ్యంలో స్థానిక డిప్యూటి డైరెక్టర్ శుభదాస్ నాలుగు రోజుల క్రితం

వృథాగా మున్సిపల్ వాణిజ్య భవనం

అందరికి నోటీసులు ఇచ్చి వెంటనే ఖాళీ చేయాలని కోరారు. అయితే ఇప్పటి వరకు ఎవరు అక్కడి నుంచి ఖాళీ చేయలేదు. కేవలం అధికారుల ఒత్తితో స్థానిక అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్న విమర్శలు వినపడుతున్నాయి.

శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం

తమ కార్యాలయ ఆవరణంలో పూల వ్యాపారాలు చేస్తున్న వారందరికి వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం. అయితే ఇంత వరకు వారు ఖాళీ చేయలేదు. ఇప్పటికే పలు మార్లు పిలిచి ఖాళీ చేయాలని సూచించాం. వారు ఖాళీ చేయక పోతే పోలీసులకు ఫిర్యాదు చేసి, వెంటనే ఖాళీ చేయిస్తాం.

శుభదాస్,
డిప్యూటీ డైరక్టర్

షార్ట్‌ఫిలిం పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

షార్ట్‌ఫిలిం రిలీజ్ పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి - గోరంట్ల

గోరంట్ల పట్టణానికి చెందిన జిఎం సురేష్ నేతృత్వంలో చేపట్టిన టార్చ్ బేరర్ అనే షార్ట్ ఫిలిం రిలీజ్‌కు సంబందించిన పోస్టర్లను కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు జిఎం శేఖర్ విడుదల చేశారు ఈ సందర్భంగా నిర్మాత జిజిఎం సురేష్ మాట్లాడుతూ జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ పతాకంపై రూపొందిస్తున్న టార్చ్ బేరర్ షార్ట్ ఫిలింలో రూపొందించిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్న నమ్మకం ఉందన్నారు. తమ షార్ట్‌ఫిలింను ఆదరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో దర్శకులు సందీప్ చౌహన్, కెమెరా ఎడిటింగ్ ప్రదీప్, మ్యూజిక్ డైరెక్టర్ అంజి, నటీనటులు బాషా, నాగేంద్ర, హరీష్, భగవాన్ శ్రీనాథ్, నరేష్, గంగాధర్, వెంకటాచలం, మేదర శ్రీనివాసులు, యతీష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసి, తహశీల్దార్ ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు హర్ష కుమార్, భగత్, అభి, వినోద్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నిబంధనల పేరుతో పింఛన్లు తొలగించే కుట్ర

మహిళకు నమస్కరిస్తున్న పరిటాల శ్రీరామ్

అమరాపురంలో పార్టీలో చేరిన వారితో 'గుండుమల'

ధర్మవరంటౌన్ : ధర్మవరం నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లిన పింఛన్లు తొలగిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పట్టణంలోని 35, 36వ వార్డులలో నిర్వహించిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక కుల్చడం, కోతలు విధించడమే పనిగా పెట్టుకుందన్నారు. పింఛను సొమ్ము పెంచుతున్నట్లే బయటకు కనిపిస్తున్నా నిబంధనల పేరుతో చాలా మందికి పింఛను తొలగిస్తున్నారని విమర్శించారు. అర్హుల పింఛన్లు తొలగిస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమతంకాటమయ్య, ఫణికుమార్, మహేష్ చౌదరి, నాగూరు ఉస్సేన్, భీమనేని ప్రసాద్‌నాయుడు, అంబటి సనత్, కొత్తపేట ఆది, రహీంబాషా, మాదనసుబ్బయ్య రాళ్లపల్లి పరిష్, గోసం శ్రీరాములు, బిల్లేషన, రాయపాటిశివ, కేశగాల శీన, కేతినేని రాజు, బాబా పకృద్దీన్, చోట వాసుదేవ సెలిమి శివరాం పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని నాలుగవ వార్డులో టిడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మైనారిటీ అధ్యక్షులు భక్తర్, టిడిపి పట్టణ అధ్యక్షులు మనోహర్, ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, కౌన్సిలర్లు హనుమంతు, ఉమాశంకర్, శ్రీనివాసులు, శీనప్ప , మాజీ కౌన్సిలర్లు ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం : మండలంలోని హేమావతి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా వైసిపికి చెందిన ఆనంద్, మంజునాథ్, చిక్కన్న, తిమ్మరాయప్ప, రవి తదితరులు టిడిపిలోకి చేరారు. వీరికి గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓంకార స్వామి, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నాగరాజు, గౌడరంగప్ప, సదాశివ,హేమావతి రామచంద్రప్పతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థులకు పతకాలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఎస్‌డిఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని ప్రత్యూష అథ్లెటిక్స్ స్పోర్ట్స్ మీట్‌లో బంగారు పతకం సాధించింది. శ్రీకష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో ప్రత్యూష గోల్డ్‌మెడల్ సాధించినటుల కళాశాల ప్రిన్సిపల్ శివారెడ్డి తెలిపారు, ప్రత్యూష 100, 200 మీటర్ల లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగంలో బంగారు పతకాలు సాధించిందన్నారు.

హిందూపురం : శ్రీ కృష్ణదేవారాయ విశ్వవిద్యాలయ పరిధిలో ఈ నెల 23, 24న అనంతపురంలో జరిగిన అథ్లెటిక్స్ మీట్‌లో ఎస్‌డిజిఎస్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి 28 పతకాలు సాధించినట్లు కళాశాల కరెస్పాండెంట్ బైసాని రాంప్రసాద్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల కమిటీతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కమిటీ అధ్యక్షులు రేవూర్ చంద్రమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులతో కళాశాల కమిటీ, ప్రిన్సిపల్

వృత్తివిద్యా కోర్సులతో విద్యార్థులకు ఉపయోగం

చిలమత్తూరు : ప్రభుత్వ కళాశాలల్లో అమలుచేస్తున్న వృత్తివిద్యా కోర్సులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఇంటర్మీడియేట్ ఒకేషనల్ కోర్సుల త్రీమాన్ కమిటీ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని డివిఅండ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు వృత్తి విద్యలో శిక్షణ కల్పిస్తున్న గ్లోబల్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తివిద్యా కోర్సుల్లో శిక్షణ తీసుకున్నవారికి త్వరగా ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ చైర్మన్ నాగేంద్ర, సిరికల్చర్ విభాగం విజయ్‌కుమార్, ఎఒ విభాగం హరిబాబు, ఎఅండ్‌టి విభాగం కమలాక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న కమిటి సభ్యులు ప్రభాకర్

సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

సోషల్ మీడియా, వాట్సప్ గ్రూప్‌లలో కులాలు, మతాలు,రాజకీయాలకు సంబందించి రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో గ్రూప్ అడ్మిన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి మనిషికి బావ ప్రకటన స్వేచ్చ ఉంటుందని కాని హద్దులు దాటి లా అండ్ ఆర్డర్ సమస్య తెచ్చేలా ప్రవర్తించకూడదని అన్నారు. ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన సంవత్సరం వేడుకలలో బాగంగా డిసెంబరు 31 రాత్రి ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

కల్తీ కల్లు అమ్మకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

హిందూపురం : హిందూపురం పట్టణంతో పాటు రూరల్ మండలం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల్లో పెద్ద ఎత్తున కల్తీ కల్లు వ్యాపారాలు జరుగుతున్న పట్టించుకోవడం లేదని, వెంటనే దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయవాది నవీన్‌మ కుమార్, ఈడిగ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు వారు సోమవారం కలెక్టర్‌తో పాటు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హిందూపురం, పెనుకొండ నియోజక వర్గాల్లో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా సాగుతోందని విమర్శించారు. దీనిపై స్థానిక సెబ్, ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి కనీస చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుని, పేద ప్రజల ప్రాణాలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ గౌడ్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

విభేదాలు వీడండి

కనగానపల్లి : నాయకులు, కార్యకర్తలు విబేధాలు వీడి పార్టీ గెలుపు కోసం పని చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. మండలంలోని కెఎన్. పాల్యం, శివపురం, శివపురం కొట్టాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఆమె రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తన స్వగృహంలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా భవిష్యత్ లో చేపట్టాల్సిన అంశాల గురించి నాయకులకు పలు సూచనలు చేశారు. కనగానపల్లి మండలంలో ప్రతి ఒక్కరూ ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. వైసీపీ చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యాతం పోతలయ్య, ఏరియా కో ఆర్డినేటర్ సుధాకర్ చౌదరి, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాజకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపునకు నోటీసులు

చిలమత్తూరు మండల వ్యాప్తంగా ఉన్న 15 సచివాలయాల పరిధిలో 99 పింఛన్ల తొలగింపునకు నోటీసులు అందజేస్తున్నట్లు ఎంపిడిఒ రాంకుమార్ తెలిపారు. 6 స్టెప్ వెరిఫికేషన్ లో భాగంగా వివిధ కారణాల రీత్యా వివరణ కోరుతూ లబ్దిదారులకు నోటీసులు ఇచ్చామని వారి నుంచి సరైన సమాదానం రాకపోతే పింఛన్లు తొలిగించే అవకాశం ఉంటుందని ఎంపిడిఒ చెప్పారు.

సోమందేపల్లి : మండల వ్యాప్తంగా ఉన్న 14 సచివాలయ పరిధిలోని 106 మందికి వారి పింఛన్ల తొలగింపునకు నోటీసులు పంపించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనల అతీతంగా భూమి ఎక్కువగా ఉన్న, ఆదాయం పన్ను కట్టుతున్న, నాలుగు చక్రాల వాహనం ఉన్న వారికి నోటీసులు అందించినట్లు చెప్పారు.

నిర్వాసితులకు ఎకరాకు రూ.70 లక్షలు ఇవ్వాలి

ప్రజాశక్తి గోరంట్ల

మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు కోల్పోతున్న రైతులకు ఒక్కొక్క ఎకరాకు రూ. 70 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత రైతులు సోమవారం జీవాండ్లపల్లి సమీపాన కదిరి రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేకు భూములు తీసుకుంటున్న ప్రభుత్వం పరిహారం ఎంత ఇస్తారో తెలపలేదన్నారు. పరిహారం వివరాలు తెలపకుండా అధికారులు తెలుపకుండా గ్రామ సభలు నిర్వహించి వెళుతున్నారని విమర్శించారు. ఈ భూములు ప్రైవేట్ రేటు ఎకరా కోటి రూపాయలు ఉందని కావున ఎకరాకు రూ. 70 లక్షలు పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. అనంతరం రైతులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిఎం శేఖర్‌కు అందజేశారు ఈసందర్భంగా తహశీల్దార్ రంగనాయకులు మాట్లాడుతూ రైతుల డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని అన్నారు.

వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు కలిసికట్టుగా పనిచేయాలి

ప్రజాశక్తి. గాండ్లపెంట

వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్లు కలసికట్టుగా పనిచేసి ప్రజాసమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే పివి. సిద్దారెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో వాలెంటీర్లు, గ్రామ సచివాలయ నూతన కన్వీనర్లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలుపర్చుతున్నామన్నారు. ఇంకనుంచి వాలెంటీర్లు, నూతన సచివాలయ కన్వీనర్లు కలిసికట్టుగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని అధికారుల దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్, వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎస్ ఫయాజ్ అలీ, ఎంపీటీసీలు జి సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు ఎస్ రహమతుల్లాచ రవీంద్రారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

రొద్దం : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మండలంలోని వైసిపి మండల నాయకులతో మండల స్థాయి విస్తృత సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ నారాయణ మాట్లాడుతూ వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంగా పనిచేసి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తిమ్మయ్య, ఎంపీపీ చంద్రశేఖర్, బి నారాయణ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రకటన

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE: HINDUPUR

O.S.No 340/2019

Between:
B.Ramanja neyulu S/o Ranga nayakulu ...Plaintiff
Hindupur Now at R/O D No 6/788 Azad Nagar, Kalyanadurg Raod, Ananthapuramu Town Ananthapuramu District

V/s

K. O. Ramachandra Reddy S/o Dhali Reddy ...Defendants
R/o Mothukapalli (V), Hindupur Mandal, Ananthapuramu (Sri Satya Sai) Dstrict

ప్రతి వాదికి సమన్లు

పై తెల్పిన ప్రతి వాదికి. ఇందు మూలముగా తెల్పడం ఏమనగా నీవు పై వాది దగ్గర అప్పు తీసుకొని బాకి అయినావు అందులకు గాను వాదికి ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినావు. సదరి బాకి చెల్లించనందున వాది నీపై భాకి రాబట్టకొనుటకు గాను పై కోర్టు యందు దావా వేసినారు. కావున నీకేమైన ఆక్షేపణలున్న నీ ఆక్షేపణలు తెల్పుకొనుటకు గాను 04-01-2023న ఉదయం 10-3 0గంటలకు సదరి కోర్టు ఎదుట ప్రత్యేక్షంగ గాని లేదా న్యాయవాది సమక్షంలో గానీ హాజరై నీ ఆక్షేపణలు తెల్పుకోవచ్చును. లేద పై కోర్టు నీ పరోక్షంలో కేసు తీర్మాంచబడునc ఇందూ మూలముగా తెల్పడం అయినది.

(By the order of the Court)

Sri G.R.Siddu
ADVOCATE FOR PLAINTIFF
HINDUPUR.

DHRAMAVARAMU MUNICIPALITY

IFB Tender Notice No.202 to 219/GGMP/E2/2022-23.

'e' procurement Tender Notice No.202 to 219 With value of work Rs.4.00 Lakhs to Rs.20.00 Lakhs under GGMP Funds 2022-2023 Details of name of work,Tender document,Eligibility Criteria,Bid Submission & Price bid opening date and EMD details etc., may be seen on 'e'procurement website-

https://'tender.apeprocurement.gov.in

Commissioner,
Dharmavaram Municipality.